క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి 11 కేవీ సత్యానగర్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఒంటి గంట వరకు శాంతినగర్, న్యూశాంతినగర్, ట్రైకలర్ అపార్టుమెంట్, ఆదిత్య ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని ఏఈ కిరణ్ తెలిపారు. 11కేవీ విజయపురి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హెచ్ఎండీఏ లే అవుట్, విజయపురి కాలనీ, ఉప్పల్ భగాయత్ తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని తెలిపారు.

మరమ్మతుల కారణంగా..

కాప్రా: మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ కళ్యాణ్ గార్డెన్స్, ఈశ్వరిపురి ఫీడర్ల పరిధిలో సైనిక్‌పురి, సాయిపురి, హస్తినాపురి, నిర్మల్‌నగర్, ఈశ్వరిపురి, భాస్కర్‌రావునగర్‌లలో కరెంటు ఉండదని, అదేవిధంగా సాధనవిహార్ కాలనీ, హైటెన్షన్ రోడ్డు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాధనవిహార్ కాలనీ, ప్రధమపురి కాలనీ, నేతాజీనగర్, నందిని ఆస్పత్రి ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ పరిధిలో..

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎస్ఎండీసీ కాలనీ, కళ్యాణ్‌నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల వలన ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈస్ట్ ఆనంద్‌బాగ్, తరుణి ఎన్‌క్లేవ్, తాళ్లబస్తీ, సీఫెల్‌కాలనీ, ఎస్ఎండీసీ కాలనీ, కళ్యాణ్‌నగర్, ఎఎస్ఆర్ నగర్, షిరిడీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11కేవీ అనంత సరస్వతీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సా.5. 30 గంటల వరకు ఆదర్శ్‌నగర్, అనంతసరస్వతీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

501 చీరలతో అమ్మవారికి అలంకరణ నేడు

బోడుప్పల్: శ్రీమాతా నిమిషాంబదేవి అమ్మవారిని శుక్రవారం శ్రావణ మాసం మొదటి శుక్రవారం రోజు అమ్మవారిని 501 చీరలతో విశేష అలంకరణ చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ ఒక ప్రకటనలో వెల్లడించారు. అమ్మవారిని 501 చీరలతో విశేష అలంకరణ, ప్రత్యేక పూజ, కుంకుమార్చన,వేదబ్రాహ్మణోత్తములచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం అమ్మవారి దర్శనం, మహా మంగళహారతి, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

హరితహారాన్ని విజయవంతం చేద్దాం



మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మారెడ్డి

బోడుప్పల్: హరితహారం విజయవంతం చేద్దామని బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. 5వ డివిజన్ భీంరెడ్డినగర్ కాలనీలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ హరిత హారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీనియర్ నాయకులు పన్నాల బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ, నేతలు కరుణాకర్, వెంకటాచారి, గోపిరెడ్డి, ఉపేందర్, రమేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలి



బోడుప్పల్: 4వ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం స్థానిక కార్పొరేటర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్ మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శ్రీలక్ష్మీనగర్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, వివేక్‌నగర్ కాలనీ, అనఘాపురి కాలనీ, యాదాద్రి కాలనీ సరైన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలని ఆమె వినతి పత్రంలో కోరారు.

మందుబాబుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలి

బోడుప్పల్: బోడుప్పల్ నుంచి చిలుకానగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న కట్టమైసమ్మ వైన్స్ షాపు, షోలే బార్ వద్ద రాత్రిపూట తాగిన వ్యక్తులు న్యూసెన్స్ చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ గురువారం మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌గిరి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాత్రిపూట 8గంటల తర్వాత రోడ్లపైకి వచ్చి ఆగడాలు చేస్తున్నారని, వారి వల్ల కాలనీవాసులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టడం, అరుపులు, కేకలు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అధికారులు మందుబాబులపై చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

ఎవర్‌గ్రీన్.. బోడుప్పల్!

- హరిత వనం దిశగా 'బోడుప్పల్' అడుగులు
- పంపిణీకి 4.34 లక్షల మొక్కలు సిద్ధం
- ఇంటింటికీ 4 మొక్కలు పంపిణీ చేస్తున్న సిబ్బంది
- మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై..



నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థను హరిత వనంగా మార్చే దిశగా అధికారులు, పాలకవర్గం అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం బోడుప్పల్‌లోని నర్సరీల్లో పంపిణీకి 4.34 లక్షల మొక్కలు సిద్ధంగా ఉండగా ఇంటింటికీ 4 మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించి వాటి ప్రయోజనాలను సమాజానికి అందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతేగాకుండా నాటిన మొక్కలతో పచ్చదనం కనిపించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా నర్సరీలు, ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తున్నారు. కేవలం ఒకే రకం చెట్లు కాకుండా నీడనిచ్చే చెట్లు, పండ్లు, పూల చెట్లు, ఔషధ మొక్కలను నాటుతున్నారు. హరితహారం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి సంరక్షణకు సమగ్ర చర్యలు చేపడుతున్నారు.

6 నర్సరీల్లో.. 4.34 లక్షల మొక్కలు సిద్ధం

ప్రస్తుత హరితహారంలో మొక్కలు నాటేందుకు ఆరు నర్సరీల్లో 4.34 లక్షల మొక్కలను సిద్ధం చేశారు. లక్ష్మీనగర్(హుడా) కాలనీలో నాలుగు నర్సరీలు, ఎన్ఐఎస్ కాలనీలో మరో రెండు నర్సరీల్లో మొక్కలను పెంచారు. ఇవే కాకుండా 41 ప్రాంతాల్లో ప్రకృతి వనాలను పెంచారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రకృతి వనాలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ప్రతి ఇంటికీ నాలుగు మొక్కలు

నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఇంటికి నాలుగు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. వాటిలో పండ్ల మొక్కలు జామ, దానిమ్మ, అల్ల నేరేడు, పూల మొక్కలు చామంతి, మందార, కనకాంబ్రాలు, ఔషధ మొక్కలు తులసి, ఉసిరి, హెన్నా, అశ్వగంధం, గన్నేరు ఉన్నాయి. ప్రస్తుతం ఇంటింటికీ నాలుగు మొక్కలు పంపిణీ చేస్తుండగా అవసరమైన వారికి మరిన్ని మొక్కలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న హరితహారంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై..



హరిత హారంలో నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బాధ్యత తీసుకుని సంరక్షించాలి. ప్రస్తుత హరిత హారంలో ప్రతి ఇంటికి నాలుగు మొక్కలను పంపిణీ చేస్తున్నాం. ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే మరిన్ని మొక్కలు ప్రజలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. కేవలం మొక్కలు పెట్టి వాటిని వదిలేయకుండా వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇంటింటికీ పంపిణీ చేయడంతోపాటు ఖాళీ స్థలాలు, ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాల్లో మొక్కలు నాటేందుకు పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించాం. హరిత హారంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటడంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నాం. – జి.వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్ బోడుప్పల్

సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

మల్కాజిగిరి: సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం ఆనంద్‌బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో 66 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ సారథ్యంలో ఘన విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతాయాదవ్, మీనారెడ్డి, జితేంద్రనాథ్, అల్వాల్ తహసీల్దార్ సుధ, డిప్యూటీ తహసీల్దార్ రేణుక, నాయకులు జగదీష్‌గౌడ్, పరశు రామిరెడ్డి, జీఎన్వీ సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

టీంసాయి సేవలు అభినందనీయం



మల్కాజిగిరిలో గర్భిణులకు పౌష్టికాహారం కిట్స్ అందజేస్తున్న ఎంపీ ధర్మపురి అరవింద్

– నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

గౌతంనగర్: అల్వాల్‌కు చెందిన బీజేవైఎం జాతీయ కోశాధికారి టీంసాయి(సాయి ప్రసాద్) చేస్తున్న సేవలు అభినందనీయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. టీంసాయి ఆధ్వర్యంలో మల్కాజిగిరి లక్ష్మీసాయి గార్డెన్స్‌లో గురువారం అమ్మకోసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఎంపీ అరవింద్ ముఖ్య అతిథిగా హాజరై కిట్‌లను గర్భిణులకు అందజేశారు. టీంసాయి మంచి సంకల్పంతో అమ్మకోసం అనే కార్యక్రమాన్ని చేపడితే సీఎం కేసీఆర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. కేసీఆర్ పంపిణీ చేసే కిట్లలో కేంద్రం వాటా సగానికి పైగా ఉందన్నారు. కేసీఆర్‌కు మతిభ్రమిస్తే మానసిక వైద్య నిపుణులకు చూపించాలని మంత్రి కేటీఆర్‌కు సూచించారు. తమకు పెట్టబోయే బిడ్డలకు కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు చూపించవద్దని గర్భిణులతో అన్నారు. కార్యక్రమంలో టీంసాయి, మాజీ ఎంపీ సురేష్‌రెడ్డి, కార్పొరేటర్లు గున్నాల సునీతయాదవ్, శ్రవణ్‌కుమార్, నాయకులు వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, గోపు రమణారెడ్డి, ప్రసన్న, ధన్‌రాజ్, విఠోభ, ఈసం రాకేష్, నర్సింహగౌడ్, బక్క నాగరాజు, మాశెట్టి అనిల్, గణేష్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన నేతలు

బోడుప్పల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గురువారం బోడుప్పల్ నగర పాలక సంస్థకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. మేడ్చల్ నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఈ నెలలో వారి చేరిక సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ వెల్లడించారు. రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్త సుశాంత్‌గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, తోటకూర అజయ్ యాదవ్, నేతలు కుర్రి శివశంకర్, వెంకటేశ్‌గుప్త తదితరులున్నారు.



ఘనంగా భజనలు, సంకీర్తనలు

గౌతంనగర్: శ్రావణమాసం సందర్భంగా తాడ్‌బంద్ హనుమాన్ దేవాలయం భజన బృందం ఆధ్వర్యంలో గురువారం గౌతంనగర్ డివిజన్‌లోని జయగిరి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో 12 గంటల పాటు భజనలు, సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఠాగూర్ అరుణ్‌సింగ్, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అల్వాల్: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జేజేనగర్‌లో నివాసముండే ఎం.రాజీవ్‌కుమార్(35) కూలి. మద్యానికి బానిసై ఇంటివద్దే ఉంటూ భార్యను వేధిస్తున్నాడు. గురువారం భార్య డబ్బులు ఇవ్వకపోవడంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం సహాయ నిధి పత్రం అందజేత



అల్వాల్: అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అల్వాల్ లోతుకుంటకు చెందిన మున్నా తివారికి వైద్య చికిత్సల కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం పత్రాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు ఉదయ్, సూర్యకిరణ్, అశోక్, కతలప్ప ఉన్నారు.

ప్రజల్లో చైతన్యం నింపేందుకు డాక్యుమెంటరీలు



మాట్లాడుతున్న సాయిప్రసాద్

అల్వాల్: ప్రజలను చైతన్య పర్చేందుకు డాక్యుమెంటరీ చిత్రాలను రూపొందిస్తున్నామని, ఇందుకు మీడియా సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ కోర్డినేటర్ డి. సాయిప్రసాద్ అన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి న్యాయస్థానం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఆర్. మధుసూదన్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ హాజరయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వసతులు అధ్వాన్నం



వివరాలు సేకరిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు అధ్వానంగా ఉన్నాయని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గురువారం భగత్‌సింగ్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్లు లేకపోవడంతో పాటు కేంద్రం నుంచి తల్లులు, చిన్నారులకు అందాల్సిన ఆహార పదార్థాలు అందకపోవడంపై ఫిర్యాదులు రావడంతో తనిఖీ శామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని, త్వరలోనే అంగన్‌వాడీ కేంద్రాల వసతులు, పనితీరుపై కార్యక్రమాన్ని చేపట్టుతామన్నారు. కార్యక్రమంలో సంతోష్, నందు, మురళి పాల్గొన్నారు.

ఉప్పల్ సమగ్రాభివృద్ధికి కృషి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ తదితరులు

– ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

ఉప్పల్: నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేసినట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలిపారు. గురువారం ఉప్పల్ డివిజన్ హనుమసాయినగర్‌లో రూ.21.30 లక్షలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్లను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పూజల ప్రభాకర్, శామీర్‌పేట వినోద్‌రెడ్డి, దేవిరెడ్డి, కంచెమీది శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే నాచారం అభివృద్ధి

మల్లాపూర్: బీఆర్ఎస్‌తోనే నాచారం అభివృద్ధి చెందుతోందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. నమస్తే ఉప్పల్ మీ కోసం మీ ఎమ్మెల్యే 28వ రోజు నాచారం డివిజన్‌లో పాదయాత్ర కొనసాగింది. నాచారం డివిజన్ పరిధిలోని వీఎస్‌టీ కాలనీ, భవానీనగర్, వీరారెడ్డినగర్, అంబేడ్కర్ నగర్‌లో పాదయాత్ర కొనసాగింది. ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ, తాగునీరు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూడాలని, వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. తక్షణమే పనుల కోసం ప్రతిపదనలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్, బీఆర్ఎస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజి, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్ల హామీలు ఏమయ్యాయి..?



అల్వాల్ మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

అల్వాల్: ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కేటాయించకపోవడం ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి మండల కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. నిరుపేదలకు డబుల్ ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో హామీలిచ్చి, ఓట్లు దండుకొని, మళ్లీ ఎన్నికలు వచ్చే సమయానికి కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం హడావుడి చేస్తోందన్నారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేస్తున్నారు. కార్పొరేటర్లు రాజ్యలక్ష్మీ, గున్నాల సునీత యాదవ్, నాయకులు వీకే.మహేష్, ప్రసన్న, గోపు రమణారేడ్డి, జీకే. హన్మంతారవు, సదానంద్‌గౌడ్, గున్నాల లక్ష్మణ్‌గౌడ్, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ మండల కార్యాలయం వద్ద..

దరఖుస్తులు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా లబ్ధిదారుల ఎంపిక పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ ఆర్‌కే.శ్రీనివాస్ అన్నారు. గురువారం అల్వాల్ మండల కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. బీజేపీ నాయకులు మల్లికార్జున్‌గౌడ్, సంతోష్‌గౌడ్, అజయ్, కార్తిక్, ఆంథోని, అనిల్, కరుణశ్రీ, వినయ్, మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల సేకరణ



జాతీయ జెండాలను సేకరిస్తున్న వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ తదితరులు

కుషాయిగూడ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోడ్లపై పడేసిన జాతీయ జెండాలను సేకరించి పలువురు తమ దేశభక్తిని చాటుకున్నారు. వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ రోడ్లపై పారేసిన, వదిలేసి వెళ్లిన జాతీయ జెండాలను సేకరించారు. జాతీయ జెండాపై అభిమానంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నరేష్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని నింపేందుకు స్ఫూర్తిగా నిలుస్తుయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వామి, గోపిశెట్టి, సత్యకృష్ణ, వంశీ యాదవ్, తోట కృష్ణరావు, శివప్రసాద్, వంశీ, భాస్కర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్‌కు రూ.5.33 కోట్ల బడ్జెట్



కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్) సోషల్ రెస్పాన్స్‌బులిటీ స్కీంలో భాగంగా 2023–24 వార్షిక సంవత్సరానికి రూ.5.33 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నిధులు సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేయనున్నట్లు సంస్థ ఏజీఎం, హెచ్ఆర్‌సీ మునికృష్ణ గురువారం తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ముఖ్య కార్యదర్శి రాణి కుముదిని, ఎస్ఎస్‌టీఐ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీనివాస్, ఐటీఐ జాయింట్ డైరెక్టర్ కేవీ నగేష్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ అధికారులు భవానీశంకర్, దుర్గాప్రసాద్, ఉపేందర్‌రావు, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్ల కోసం బీజేపీ మహా నిరసన దీక్ష



రామంతాపూర్: రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ శుక్రవారం నుంచి రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద 48 గంటల పాటు చేపట్టే మహా నిరసన దీక్షను విజయవంతం చేయాలని రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్ల బీజేపీ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్ కోరారు. పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుపేదలకు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా డబుల్ ఇళ్లు కేటాయించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు, రామంతాపూర్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఉలిగొండ నారాయణదాసు, చెల్లోజు ఎల్లాచారి పాల్గొన్నారు.

పేద బడుగు వర్గాల గొంతుక గద్దర్



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న విమలక్క

మల్లాపూర్: పేద బడుగు వర్గాల గొంతుక గద్దర్ అని అరుణోదయ విమలక్క అన్నారు. గురువారం అరుణోదయ విమలక్క ఆధ్వర్యంలో మల్లాపూర్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ గద్దర్ జీవితంలో విప్లవం నుంచి ఉద్యమం వరకు ఎన్నో పాటలు పాడి ప్రజల గుండెల్లో స్థిరపడి పోయారన్నారు. నిర్వహకులు సీతాల వెంకటయ్య, కట్ట నాగరాజు, ఎడ్ల యాకన్న, సీపీఐ నాయకులు శంకర్‌రావు, సాంబశివరావు, ఎస్వీ శివకుమార్, సూర్యం రాజేష్, విజయ్‌కుమార్, సురేందర్, నెమలి అనిల్, కృష్ణ, వాసుగౌడ్ పాల్గొన్నారు.